క్లుప్తంగా

స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పరీక్షల్లో ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నడిగూడెం బాలికల పాఠశాలకు చెందిన ఎస్‌కే.నాజ్మిన్ 3వ స్థానం, మోడల్ స్కూల్‌కు చెందిన ఎస్‌కె.హఫీజా 4వ స్థానం సాధించగా, సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.సాయికుమార్ 5వ స్థానం, జి.సంతోష్ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల కన్వీనర్ యలమర్తి శౌరి, కోకన్వీనర్ డాక్టర్.కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ జలీల్ (35) అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. దీంతో శ్రీరామాంజనేయ ట్రాన్స్‌పోర్టుకు చెందిన తన తోటి డ్రైవర్లు రూ.1,30,000లను సేకరించి జలీల్ భార్య అ నిషా, కుమార్తె అనిఫాల పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. కార్యక్రమంలో మిత్రులు నాగు శంకర్, ముసుకు ఆంజనేయులు, షేక్ జానీ, లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఫిబ్రవరి 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే.షరీఫ్ మంగళవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

అతిథి అధ్యాపకుడి నియామకానికి..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ బోధనకు గాను అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాన్ని ఫిబ్రవరి 2వ తేదీలోపు కళాశాలలో అందజేయాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, నిబంధనల ప్రకారం నియామకం జరుగుతుందని పేర్కొన్నారు.

భోజనశాల ఏర్పాటుకు విరాళం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల ఏర్పాటుకు మంగళవారం మునగాల మండలం బరాఖత్ గూడెంకు చెందిన రిటైర్డు విద్యాధికారి ఓరుగంటి రవి- రమా దంపతులు రూ.25 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారుడు పసుపులేటి బిక్షం, కోశాధికారి బుస్సా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వెండి బిందె బహూకరణ



వెండి బిందెను అందజేస్తున్న దాతలు

మఠంపల్లి : ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి మిర్యాలగూడకు చెందిన భక్తులు దివాకరుని హనుమంతరావు- ఉదయలక్ష్మి దంపతులు, దివాకరుని ఫణీంద్ర- శ్రావణి దంపతులు మంగళవారం రూ.1లక్ష 66వేల విలువ గల వెండి తీర్థపు బిందెను ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సత్కరించారు. అర్చకులు లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, జిల్లా మత్స్యశాఖ జేఏ చెన్నూరు ప్రసాదరావు పాల్గొన్నారు.

అన్నదానం

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ఎన్ చంద్రమౌళి ఇటీవల అమెరికాలో మృతి చెందారు. ఆయన సంస్మరణార్థం మంగళవారం ఏరియా హాస్పిటల్లో అన్నదానం చేశారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కరణ్ కుమార్, ఎన్.సుబ్బారావు, విజయానంద్ సాగర్, కౌన్సిలర్లు వి.నాగేశ్వరరావు, భాస్కర్, గంగరాజు, విశ్వకాంతు, రామకృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

- ముస్తాబైన శ్రీవేణుగోపాలస్వామి, సీతారామచంద్రస్వామి ఆలయాలు
- తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు
- 5న స్వామివారి కల్యాణం



ఫణిగిరి గుట్టపై గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం



ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం



స్వామివారి మూలవిరాట్

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి, శ్రీసీతారామచంద్రస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1 నుంచి 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీంతో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆ లయాలను ముస్తాబు చేశారు. కాగా పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో 1న అధ్యయనోత్సవంతో ఉత్సవాలు ప్రా రంభమై పట్టణ శివారులోని పరి కల రామస్వామి గట్టుపైన గల స్వయంవ్యక్త శ్రీ సీ తారామచంద్రస్వామి ఆలయం వద్ద కల్యాణోత్సవం, ఎద్దుల పందేలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలతో ముగియనున్నాయి.

6న ఎద్దుల పందేలు..

కాగా, 1వ, 2వ తేదీల్లో ఆలయాల్లో ద్రావిడ వేదపారాయణం, స్వామివార్లకు పల్లకీసేవలు నిర్వహిస్తారు. 3న పరమపదోత్సవం నిర్వహిస్తారు. 4న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలోని స్వామివారిని పెండ్లికుమారునిగా ముస్తాబు చేసి పల్లకీలో గట్టుపై గల సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుస్తారు. అదే రోజు ధ్వజారోహణము, గరుడ ముద్ద అందుకొను కార్యక్రమం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. 5న సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 12 గంటలకు ఎదుర్కోలు, స్వామి అమ్మవార్ల కల్యాణం వేద మంత్రోత్సవాల మధ్య నిర్వహిస్తారు. 6న హోమం, బలిహరణ, ప్రసాద వితరణ, మధ్యాహ్నం ఒంగోలు జాతి కోడెల ప్రదర్శన (ఎద్దుల పందేలు), రాత్రి గరుడ సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 7న చక్రవరి సేవాకాలం, రాత్రి దోపు ఉత్సవం, ఆశీర్వచనం, పూర్ణాహుతి, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, కళా ప్రదర్శనలు నిర్వహిస్తారు. 8న స్వామివారికి పట్టణంలోని పురవీధులలో ప్రత్యేక వాహనంపై ఊరేగింపు నిర్వహించి అనంతరం ఆలయ ప్రవేశం చేస్తారు. 9న ప్రాబోధికి, నివేదన, రాత్రి హరికథా గానము, హరినామ సంకీర్తనలు, పవళింపు సేవ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ : అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మాతాశిశు సంరక్షణలో అంగన్వాడీలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను, పౌష్టికాహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంగన్వాడీలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత, ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, నాయకులు కొండా సైదయ్య, కాసాని శ్రీనివాస్, కందరబోయిన వీరస్వామి, కల్లూరి పద్మజ తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు చట్టంతో ప్రజలకు న్యాయం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

కోదాడఅర్బన్ : సమాచార హక్కు చట్టం ప్రతి ఫలాలను ప్రజలకు అందేలా కృషి చేయాలని కోదాడ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. కోదాడ నియోజకవర్గ సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కోదాడ కోర్టు హాల్లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సమాచార హక్కు చట్టంతో ప్రజలను చైతన్య పర్చాలన్నారు. సమాచార హక్కు చట్టంతో అన్యాయానికి గురైన ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు సోమపంగు వెంకటయ్య, అద్దోజు శ్రీనివాసచారి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు, రాష్ట్ర అధ్యక్షుడు లతీఫ్‌ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల్ల భాస్కర్, కొండా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో అక్రమాలపై ఫిర్యాదు

నడిగూడెం : మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం ఆ సంఘం వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య, పలువురు డైరెక్టర్లు హైదరాబాద్‌లోని వ్యవసాయ సహకార సంఘం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. 2020 ఫిబ్రవరి నుంచి 2022 జనవరి 15వ తేదీ వరకు సంఘంలో జరిగిన తీర్మాణాల కాపీలు తమకు ఇవ్వకుండా దాటవేస్తున్నారని, దీర్ఘకాలీక రుణాలు, ఇతర రుణాలు, రాయితీలు, ధాన్యం వ్యాపారంపై వచ్చే రవాణా చార్జీలు, ధాన్యం కొనుగోలులో తరుగు, దీర్ఘకాలీక రుణాల బీమాపై వచ్చే కమీషన్, ఎరువుల వ్యాపారంపై వచ్చే కమీషన్‌పై అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కొడుకు కానిస్టేబుల్‌గా పనిచేస్తూ సహకార సంఘంపై పెత్తనం చెలాయిస్తున్నాడని, సీఈఓతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే విచారణ చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సంఘం వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య, డైరక్టర్లు వీరబోయిన వెంకటేశ్వర్లు, మాణిక్యం, అంజయ్య తదితరులున్నారు.

వైభవంగా విజయగణపతి ఆలయ వార్షికోత్సవం



అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసశర్మ

కోదాడఅర్బన్ : పట్టణంలోని విజయ గణపతి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, గణపతి పూజ నిర్వహించి తీరొక్కపూలతో అలంకరించారు. అర్చకులు వేద మంత్రోత్సవాలు మధ్య స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ జోన్నాబట్ల శ్రీనివాసశర్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, అధ్యక్షుడు చలపాటి రామారావు, కౌన్సిలర్లు కోట మధు, మైస రమేష్, కందరబోయిన వేలాద్రి, వంగవీటి లక్ష్మణ్‌రావు, లక్ష్మీనారాయణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు మేలు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ జోడోయాత్ర విజయవంతగా పూర్తిచేసిన సందర్భంగా మండలంలోని రామలక్ష్మీపురంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఈ యాత్రతో పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కేంద్రంలోని బీజేపీలు ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల సాగర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు గంగిరెడ్డి కన్నారెడ్డి, రేపూరి వెంకటాచారి, సుబ్బారెడ్డి, అన్నెం పెద్ద వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, భూపాల్‌రెడ్డి, కాలతిరిపి పాపులు, సుందర్‌రావులు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు జాతీయ పురస్కారాలు



జాతీయ సేవా పురస్కారాలు అందుకున్న విద్యుత్ ఉద్యోగులు

పాలకవీడు : స్వామి వివేకానంద జయంతి, శివ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజేషన్ విభాగంలో నటుడిగా, రచయితగా కళను ప్రదర్శించిన మండలానికి చెందిన విద్యుత్ ఉద్యోగులు సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్ పిచ్చయ్యలకు జాతీయ విశిష్ట సేవా పురస్కారాలను కీర్తి అకాడమీ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ బిందు సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని భాస్కర్ ఆడిటోరియంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, మండల ప్రజలు వీరిని అభినందించారు. ఏఈ నరసింహనాయక్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, మోషు, సైదారాజు, వెంకటేశ్వర్లు, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ'ని సద్వినియోగం చేసుకోవాలి



కోదాడఅర్బన్ : ఆర్టీసీ ప్రచార జాతా నిర్వహిస్తున్న కళాకారులు

మునగాల : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ కళాజాత బృందం లీడర్ సంపత్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో ఆర్టీసీ కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. ప్రజలకు ఆర్టీసీ అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో కోదాడ డిపో పరిధిలోని గ్రామాల్లో ఆర్టీసీ సేవలు, రాయితీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు పెంటోజీ, శ్రీహరి, గోపన్న, వేణుగోపాల్, కర్ల శ్రీను, వెంకటేశ్, సురేందర్, రమణ, వీ.కె.స్వామి, సీఆర్‌సీ ఎం.ఉపేందర్, జీఎం.రాము, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎల్.రాజశేఖర్, కార్గో ఏజెంట్ సైదులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

చిలుకూరు : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని టీఆర్టీసీ బృందం సభ్యులు అన్నారు. మంగళవారం చిలుకూరులో ఆర్టీసీ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో కళా బృందం కోఆర్డినేటర్ సీహెచ్.సంపత్‌కుమార్, కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, సభ్యులు జీఎమ్ రావు, ఉపేందర్, మంగ్తా తదితరులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : కోదాడలోని పలు కూడళ్లలో మంగళవారం ఆర్టీసీ కళా బృందం కళాజాత నిర్వహించారు. ఆర్టీసీ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ వృద్ధులకు, వికలాంగులకు, జర్నలిస్టులకు, డయాలసిస్ రోగులకు, విద్యార్థులకు రాయితీతో కూడిన సేవలను అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ కల్పించే సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ ఉపేందర్, జీఎంరావు, వార్డెన్ మంగ్త కళాకారులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ఎంపీటీసీల సమస్యలపై చర్చించాలి

పాలకవీడు : ఎంపీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు చర్చించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీలకు నిధులు లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేక గెలిపించిన ప్రజలకు సమాధానం చేప్పలేకపోతున్నారని అన్నారు. ఎంపీటీసీలకు ప్రతి ఏడాది రూ.50 లక్షలు కేటాయించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. గ్రామపంచాయితీల్లో ఎంపీటీలకు ప్రత్యేకు గదిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, రేఖ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి



నడిగూడెం : రామాపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి



చిలుకూరు : జెర్రిపోతులగూడెంలో పాల్గొన్న తహసీల్దార్, అధికారులు



హుజూర్‌నగర్‌రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

నడిగూడెం : అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని రామాపురం ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కుల, మత వర్గ లింగ భేదాలకు తావివ్వకుండా ప్రతిఒక్కరూ సోదరభావంతో ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎస్‌ఐ ఏడుకొండలు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, సర్పంచ్ గుజ్జ అనసూర్యమ్మ, ఆర్‌ఐ సరస్వతి, ఏపీఎం రామలక్ష్మి, ఏపీఓ నగేష్, పంచాయతీ కార్యదర్శి కళావతి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే చర్యలు

గరిడేపల్లి : గ్రామాల్లో రెండు గ్లాసుల విధానం కొనసాగితే సమాచారమివ్వాలని, చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ జక్కంపూడి కార్తీక్, ఎస్‌ఐ కొమిరెడ్డి కొండల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో గల హరిజనవాడలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో అంటరానితనం, సహపంక్తి భోజనాల్లో వివక్ష చూపిస్తే తమకు తెలపాలన్నారు. దేవాలయాల్లో ప్రవేశానికి ఆటంకం కలిగించినా చెప్పాలన్నారు. కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవన్నారు. కల్యాణిలక్ష్మి, రేషన్ కార్డులు, పెన్షన్, బాల్య వివాహాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి స్వరూపబిక్షం, ఎంపీటీసీ బల్దూరి సందీప్, వార్డు సభ్యులు మల్లెంపల్లి శివ బిక్షం, వీఆర్‌ఏ విజయలక్ష్మి, పిడమర్తి నాగరాజు, ఆర్.వెంకన్న, కడప సుధాకర్, మాతంగి తిమోతి, దోసపాటి ముత్తయ్య తదితరులున్నారు.

రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : భారత రాజ్యాంలోని హక్కులను పౌరులు కాపాడుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని లక్కవరంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండెపంగు సౌజన్యనరేష్, ఎంపీటీసీ రణపంగు కాశమ్మ, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మనుషులందరూ సమానం

చిలుకూరు : కులం, మతం ఏదైనా మనుషులందరూ సమానమేనని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. మంగళవారం మండలంలోని జెర్రిపోతులగూడెంలో గల ఎస్సీ కాలనీలో రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నలబోలు సుజాత శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఐ మంత్రిప్రగడ సీతయ్య, ఏపీఎమ్ దుర్గా ప్రసాద్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇతరుల హక్కులకు భంగం కలిగించొద్దు

నేరేడుచర్ల : మండలంలోని దాసారం గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు ఇతర హక్కులకు భంగం కలగకుండా చూడాలన్నారు. దళిత వాడల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నవీన్‌కుమార్, సర్పంచ్ సుశీల, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఉన్నారు.

సమాన హక్కులు పొందాలి

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 3వ వార్డులో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు సమాన హక్కులు పొందాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ షాహనాజ్, ఖరీముల్లా తదితరులున్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోదాడరూరల్ : పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవరం, అల్వాలపురం, చిమిర్యాలలో ఆడదూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధితో గర్భస్రావం ఏర్పడే ప్రమాదం ఉందని, కావున 4 నుంచి 8 నెలల వయస్సు గల ఆడ దూడలకు ఈ టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, అరుణ, సాయికృష్ణ, ఖాన్, శ్రీను, లక్ష్మమ్మ, నాంచారయ్య, ప్రసాద్, నాగుల్‌మీరా ఉన్నారు.

రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మఠంపల్లి : మండలంలోని గ్రేగోల్డ్ సిమెంట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు గాయపడి మృతి చెందిన ఇద్దరు కార్మికులకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఐఎఫ్‌టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేగోల్డ్ సిమెంట్ పరిశ్రమలో గతంలో కూడా ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, అయినా పరిశ్రమ యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు కామళ్ల శ్రీను, ఎస్‌కే.లాలు, వెంకటేశ్వర్లు, నెహ్రూ, సైదులు, సాగర్, సుందరయ్య, నాగరాజు, గౌతమ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరనున్న మాజీ ఎంపీపీ

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి త్వరలో బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు తెలిపారు. మంగళవారం మామిళ్లగూడెం గ్రామంలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌కు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మైనంపాటి శ్రీనివాసరెడ్డి, నవీల రామకోటి, మండల యూత్ అధ్యక్షుడు ఎస్‌కే జానీపాష, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, మిక్కిలినేని సతీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఊరేగింపులో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



విగ్రహాల ఊరేగింపులో కళాకారులు, తదితరులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి, అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారులు వివిధ రకాల దేవతామూర్తుల వేషధారణలో నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం నాయకులు, కళాకారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలని వినతి

హుజూర్‌నగర్ : రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని పీఏసీఎస్ డైరెక్టర్ దేవరం మల్లీశ్వరి అన్నారు. ఈమేరకు మంగళవారం రైతులతో కలిసి స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు యరగాని శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రకటించిన లక్ష లోపు రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కంచర్ల నర్సిరెడ్డి, పుష్పావతి, దుగ్గి వేణు, కె.లక్ష్మారెడ్డి, ఎస్.ఉపేందర్, కె.వెంకటమ్మ, డి.నాగిరెడ్డి, పి.రవీందర్‌రెడ్డి, డి.నవీన్‌రెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, కె.కోటిరెడ్డి, ఎస్.సుధాకర్ బి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులను తెరవాలి

హుజూర్‌నగర్ : మూతపెట్టిన రైస్ మిల్లులను వెంటనే తెరవాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని బీఆర్‌ఎస్‌కేవీ కార్యాలయంలో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ, బీఆర్‌ఎస్‌కేవీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడుతూ మిల్లులను నమ్ముకొని వేల కిలోమీటర్లు వలస వచ్చి బతుకుతున్న కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మేకల నాగేశ్వరరావు, పచ్చిపాల ఉపేందర్, సలిగంటి జానయ్య, చింతకాయల మల్లయ్య, గురవయ్య, పెద్ద నాగేశ్వరరావు, మట్టపల్లి, చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

హుజూర్‌నగర్ : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. పట్టణంలోని 21వ వార్డులోకంటి వైద్య శిబిరాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, ఎ.సతీష్, ఎ.గంగరాజు, ఎం.రాంగోపి, గురవయ్య, వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు నిధులు పెంచాలి

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో బీసీలకు నిధులు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబుగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బీసీలు ఉన్నారని, బీసీ జనాభాకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని కోరారు. బీసీలకు ఎమ్మెల్యే సీట్లు పెంచడంతో పాటు బీసీలకు బీసీ బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు యల్లావుల వెంకన్న, బట్టిపల్లి హుస్సేన్, బుర్రి శేఖర్, మేకల దుర్గా ప్రసాద్, చింతకాయల నగేష్ తదితరులున్నారు.

మట్టపల్లి ఆలయంలో రాధామోహన్ పూజలు



మట్టపల్లి ఆలయంలో అంతర్జాతీయ కళాకారిని రాధామోహన్ కుటుంబసభ్యులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మంగళవారం ముంబై ఆంధ్రమహాసభ వైస్ ప్రెసిడెంట్, అంతర్జాతీయ కళాకారిని డాక్టర్. రాధామోహన్ కుటుంబసభ్యులతో సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమెవెంట కుటుంబసభ్యులు మోహన్, రుతుజ, చైతన్య, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రీజినల్ ప్రెసిడెంట్ పోతురాజు రమేష్‌బాబు, తదితరులున్నారు.